# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

**రిపోర్టర్లు కావలెను**

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 210 | హైదరాబాద్ | బుధవారం | 13- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్
- వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక



**న్యూఢిల్లీ,నవంబర్12ప్రజాక్షేత్రం:**

రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని,

మిగతా 2లో...

# కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

- బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన!
- దాడిలో బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
- దాడికి పాల్పడేలా సురేశ్‌ను ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి
- కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి
- దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
- పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
- బిఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు
- కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం
- అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ
- మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక



**హైదరాబాద్,నవంబర్12ప్రజాక్షేత్రం:**

ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా

మిగతా 2లో..

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ




**హైదరాబాద్,నవంబర్12ప్రజాక్షేత్రం:**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిష న్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మా సనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళ వారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజ కీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్,

మిగతా 2లో...

## కులగణనపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు..




## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

- అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుందో ప్రధాని ఏం చేస్తున్నట్లు
- త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
- రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా :
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**న్యూఢిల్లీ, నవంబర్ 12 ప్రజాక్షేత్రం:**

తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలు న్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ. 1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800

మిగతా 2లో..

# ప్రతిపక్షం లేకున్నా.. మనం బాధ్యతగా ఉండాల్సిందే

- ప్రజాసమస్యలపై స్పష్టతతో మాట్లాడాలి
- సభా కార్యక్రమాలపై అవాహన పెంచుకోవాలి
- బడ్జెట్ కటాయింపులు, బిల్లులపైనా చర్చించాలి
- ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమలో చంద్రబాబు సూచనలు



**అమరావతి,నవంబర్12ప్రజాక్షేత్రం:**

సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దని ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. వాళ్లకు బాధ్యత లేదు... కానీ మనకు ఉందని గుర్తించాలని అన్నారు. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూ గమనిస్తారని గుర్తుంచుకోవాలసి సిఎం చంద్రబాబు తెలిపారు. ఏపీ అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడుతూ.. రానురాను ఎమ్మెల్యేలకు స్థబెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని.. ఇది మంచిది

మిగతా 2లో...

# కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

మెదటిపేజీ తరువాయి

ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగం గా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో వైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్‌ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగు లో కి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గత మైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలే పల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాల లో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తో పాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్‌ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తి గత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిష నల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించు కోనేందు కు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడం తో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధి కారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధి కారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### బిఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్దతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్దతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

మెదటిపేజీ తరువాయి

అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగేశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుద్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది. ఆయన కంటే ముందు డిప్లో రంజన్ శర్మకు బీజేపీ టిక్కెట్టు ఇచ్చింది. రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ నున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం నిలిచిపోయింది. ఝుంఝును, దౌసా, ఖిన్వసర్, డియోలి-ఉనియారా, సాలంబెర్, చౌరాసి మరియు రామ్‌గఢ్ ఎన్నికలు జరగనున్న స్థానాలు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, నిశ్శబ్ద సమయంలో, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఇంటింటికీ వెళ్లి మాత్రమే, ఓటు వేయమని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్ కూటమికి పరీక్ష లాంటివే.

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

మెదటిపేజీ తరువాయి

తెల్లం వెంకట్రా వు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టం
- 24వేల దిగువకు నిఫ్టీ చేరిక
- డాలర్ మారకంతో పడిపోయిన రూపాయి

ముంబయి,నవంబర్12ప్రజాక్షేత్రం:

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. ఆసియా మార్కెట్లయిన సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. గత కొన్ని రోజులుగా మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2306 కోట్ల విలువైన షేర్లను విక్రయించడం గమనార్హం. ట్రంప్ విజయం తర్వాత డాలర్ బలపడుతుండడంతో ఇతర కరెన్సీలు బలహీన పడుతున్నాయి. ఈ క్రమంలోనే డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40 స్థాయికి చేరింది.నిరాశజనక త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ.. గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. సాయంత్రం ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీ మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,644.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257 పాయింట్ల నష్టంతో 23,883.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి.

## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

మెదటిపేజీ తరువాయి

కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావ మరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారుమేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

## కులగణనపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు..

హైదరాబాద్ నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన సోలాపూర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ కొత్త కుట్రను అడ్డుకుంటామని ప్రకటించారు. ఓబీసీలను విభజిస్తేనే కాంగ్రెస్‌కు ఆక్సిజన్ అని.. అందుకే కుల రాజకీయాలు చేసేందుకు సిద్ధమైందని మండిపడ్డారు. కులగణన పేరుతో కొత్త కుట్రకు తెరలేపారని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే సేఫ్‌గా ఉంటారని సూచించారు. కాగా, మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేస్తామని కాంగ్రెస్ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీనినే అస్త్రంగా చేసుకొని ఎంవీఏ కూటమి నేతలంతా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్లను మరింత పెంచుతామని చెబుతున్నారు. కులగణన అంటే సమాజాన్ని విభజించడం కాదని.. వివిధ వర్గాల వారు మరింత ప్రయోజనం పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని కూటమి నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. ఈ మేనిఫెస్టోపై ప్రధాని మోడీ స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కుట్రను బీసీలు గమనించాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే భేటీ

అమరావతి,నవంబర్12ప్రజాక్షేత్రం:

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం కొనసాగింది. తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి హాజరయ్యారు. శాసనసభ, మండలిలో అనుసరించే వ్యూహం, రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఉభయ సభల్లో చీఫ్ విప్, విప్‌ల నియామకంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సోమవారం జరిగిన బీఏసీలో సీఎం చంద్రబాబు... చీఫ్‌విప్, విప్‌ల ప్రస్తావన తెచ్చారు. శాసనసభలో 9 మంది విప్‌లను నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. తెదేపా నుంచి ఐదుగురు, జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరికి అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. శాసనసభ డిప్యూటీ స్పీకర్‌ను నియమించే అవకాశముంది.

## పతిపక్షం లేకున్నా.. మనం బాధ్యతగా ఉండాల్సిందే

మెదటిపేజీ తరువాయి

కాదని... నిరంతరం నేర్చుకోవాలి... తెలుసుకోవాలని సూచించారు. 'ఇప్పుడు ఎవరు ఏ స్జబెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏ విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే ఎమ్మెల్యేలకు ఉపయోగ పడుతుంది. పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరని.. గతంలో అదే జరిగిందన్నారు. శాఖల్లో ఏం జరుగుతుందో ఎమ్మెల్యేలకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో తెలియదన్నారు. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెప్పుకొచ్చారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని.... వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలన్నారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తామన్నారు.

ప్రజలు ఎన్నో ఆశలు, నమ్మకం పెట్టుకున్నందున సమస్యలపై సభలో చర్చించా లని తెలిపారు. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలన్నా రు. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుందన్నారు. టీడీపీ నుంచి 61 మంది, జనసేన నుంచి 15 మంది, బీజేపీ నుంచి నలుగురు, వైసీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారని తెలిపారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూర దర్శన్‌లో వచ్చేవని.. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చిందన్నారు. ఎమ్మెల్యే లుగా గెలిచిన వాళ్ళకు సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తా మని.. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయని చంద్రబాబు అన్నారు. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాల కు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించామని గుర్తుచేశారు. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయన్నారు. గతంలో ఒక స్జబెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లమన్నారు. విజ న్-2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయలని తెలిపారు. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసనసభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు నిరంతరం నేర్చుకోవాలని, తెలుసుకోవాలని సూచించారు. విజన్ 2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. పనిచేయాలనే ఆసక్తి ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు.ప్రజలకు ఏం అవసరం.. మనం ఏం చేశామనేది చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో తమ ప్రతినిధి మాట్లాడుతున్నారని ప్రజలు గమనిస్తూనే ఉంటారని తెలిపారు. అలాంటప్పుడు బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరని చెప్పారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షత వహించారు.

## సుప్రీమ్ తీర్పు అమలుచేసి మాదిగలకు న్యాయం చేయాలి

### - మంద కుమార్ ఎం ఎస్ పి జాతీయ నేత

గోవిందరావుపేట నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):

రాష్ట్ర ప్రభుత్వము సుప్రీం కోర్ట్ తీర్పును గౌరవించి అమలుచేసి మాదిగలకు న్యాయం చేయాలని ఎంఎస్ పి జాతీయ నేత మంద కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఎం.ఎస్.పి మండల సమావేశం ఎంఎస్ పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడి పెల్లి శ్యాంబాబు అధ్యక్షతన జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్, వేల్పుల సూరన్న . బొడ్డు దయాకర్ . ఎం ఆర్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బోర్ర బిక్షపతి లు పాల్గొన్నారు. ముందుగా మంద కుమార్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దేశంలోనే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా ఎస్టీల వర్గీకరణ ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని ప్రకటించి ఎస్సీల వర్గీకరణ లేకుండా డి ఎస్ సి టీచర్ ఉద్యోగాలు 11062 అమలు చేసి మాదిగలకు ఆన్యాయం చేసి మాదిగలు అబివృద్ధి చెందకుండా మోసం చేయడం జరిగింది



వెంటనే సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూగౌ మంద కృష్ణ నాయకత్వంలో డిసెంబర్ 21 న హైదరాబాద్ లో మాదిగల ధర్మ యుద్ధ మహా సభ ను నిర్వహిస్తున్నాం. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హలో మాదిగ. చలో హైదరాబాద్ డిసెంబర్ 21న మాదిగల ధర్మ యుద్ధ మహా సభ ను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బర్రి సతీష్ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఇరుగు పైడి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కర్ణకర్ . ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం. అనంతరం మండలం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు.

## ఏకగ్రీవంగా మాక్లూర్ సొసైటీ చైర్మన్ బురోల్ల అశోక్

మాక్లూర్ నవంబర్ 12( ప్రజాక్షేత్రం)

మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా బురోల్ల అశోక్, వైస్ చైర్మన్ గుండారం శేఖర్‌ను మంగళవారం పాలకవర్గం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... నేను కల లు కన్నా చైర్మన్ పదవిలో కూర్చో బెట్టిన డైరెక్టర్లకు, నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా నా పాదాభివందనం అని తెలిపారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## క్రీడలలో రాణించిన అంకంపాలెం విద్యార్థినులు



**దమ్మపేట నవంబర్ 12(ప్రజాక్షేత్రం):**

జాతీయస్థాయి రెజిలిన్, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన దమ్మ పేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు ఎంపికయ్యారు. పదో తరగతి విద్యార్థిని ఆర్.గీత హర్షిణి మహబూబ్ నగర్ లో రెజిలిన్ పోటీలలో పాల్గొని మొదటి బహుమతి గెలుచుకుని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వాలీబాల్ పోటీలలో 9తరగతి విద్యార్థిని అక్షయ ఖమ్మంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## సమగ్ర కుటుంబ సర్వే పై పుకార్లను నమ్మొద్దు - తాండ్ర



**ములకలపల్లి నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీ గ్రామంలో అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వే పై పుకార్లను నమ్మొద్దని చెప్తున్నా ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రాజీవ్ నగర్ కాలనీ గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వే ప్రభుత్వం పొందుపరిచిన అంశాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని ఓపిగ్గా ప్రజల నుంచి సమాచారం సేకరించి ఏ ఒక్కరిని ఇబ్బంది లేకుండా సర్వే కొనసాగించాలని అధికారికి సూచించారు. సర్వే వల్ల నష్టం జరుగుతుందని వస్తున్నపుకార్లలను ఎవరు నమ్మద్దని విజ్ఞప్తి చేశారు.కేవలం అవగాహన లేని వాళ్ళు ఈ విధంగా వందతులను సృష్టిస్తున్నారని సర్వేలో అధికారులు మీ నుంచి వివరాలు సేకరించినప్పుడు కేవలం మీరు వెల్లడించిన అంశాలను మాత్రమే పరిగణంలో తీసుకుంటారని వేరే ఇతర విషయాలను మీ అనుమతి లేకుండా నమోదు చేయారన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, సోయం నాగరాజు, మడకం కిరణ్ బాబు,నూపా రాజు, కొండ్రు చిన్న నాగులు తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు



**మద్దూరు పట్టణం నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలం రెనివట్ల గ్రామ ప్రజలు మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని మద్దూర్ తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టడం జరిగింది. మా గ్రామం మున్సిపాలిటీలకి అర్హత లేదని అన్నారు . మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపితే ఉపాధి హామీ పోతుందని, ఇంటి పన్నులు పెరుగుతాయని ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఫీజులు పెరుగుతాయని అన్నారు. మా గ్రామ ప్రజలు ఇంకా అభివృద్ధి చెందలేదని గ్రామ మాజీ సర్పంచ్ భవాని శంకర్ అన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలకు మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్



**నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట. నవంబర్, 12. (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల,ఎదుల్లాపూర్ గ్రామాల లో జరుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన కు మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాతు ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఈ సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు కూడా అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతి రెడ్డి,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# రెల్లి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- కూటమి గెలుపు కోసం కృషి చేసిన రెల్లి కులానికి చైర్మన్ పదవి ఇవ్వాలి
- రెల్లికులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్
- టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొడుగు కుమార్‌కు పదవి కల్పించాలి



**విశాఖపట్నం, నవంబర్ 12(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన రెల్లి కులానికి చైర్మన్ పదవి ప్రకటించాలని, ఆ చైర్మన్ పదవిని నిరంతరం రెల్లికుల సంక్షేమం,టీడీపీ పార్టీ గెలుపు కోసం పనిచేసిన రెల్లి కుల సంఘం ఉపాధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొడుగు కుమార్ కి కేటాయించాలని రెల్లికులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లివెంకటేశ్వరరావు సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. రెల్లి కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని రెల్లి ప్రజలు 19 లక్షల మంది వున్నారని,చదువు, ఉద్యోగాలు, రాజకీయాల్లో అత్యంత వెనుకబడి వున్నారన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులను ఏ,బీ,సీ,డీ వర్గీకరణతో న్యాయం చేశారని, నామినేటెడ్ పోస్టులు అన్ని సామాజిక వర్గానికి ఇచ్చారని కొనియాడారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. రెల్లి జాతి రాజకీయంగా అత్యంత వెనుకబడి ఉందని,టిడిపి ప్రతిపక్షంలో వున్నపుడు బాగా పనిచేసిన చేసిన పొడుగు కుమార్ కి పదవి ఇవ్వాలని కోరారు. టిడిపి ఎస్సీ సెల్ లో సేవలందించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో రెల్లి, రేల్లి ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. ఆంధ్ర ప్రదేశ్ మానవ హక్కుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మ కాయల శ్రీనివాస రావు మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం రెల్లి నాయకులను ప్రోత్సహించాలని కోరారు. మాల, మాదిగ కార్పొరేషన్ లు మాదిరిగానే, రెల్లి కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పోడుగు కుమార్ సహా, ఉత్తరాంధ్ర లో గల రెల్లి నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు.దళిత సంఘం నాయకుడు కస్తూరి వెంకట రావు, మాట్లాడుతూ ఏ ప్రభుత్వం కూడా రెల్లి కులాలకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ఎందుకు అనగదొక్కుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కష్టపడి పనిచేసిన రెల్లి నాయకులకు నామినేటెడ్ పదవులు తప్పక ఇవ్వాలని కోరారు.సంఘం నాయకుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి రెల్లి నాయకులకు న్యాయం చేయాలన్నారు ఈ విషయంలో సీఎం, పవన్ కళ్యాణ్ కూడా స్పందించాలని కోరారు. ఉప కులాలకు కూడా న్యాయం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో సంఘం నాయకులు సత్యం, బంగారు ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ రోజు నాతో మాట్లాడతాడు : మాజీ ఎమ్మెల్యే పట్నం

- సురేష్ మా బీఆర్ఎస్ కార్యకర్త కాబట్టి నాతో రోజు మాట్లాడుతుంటాడు ఎందుకు అతనిని టార్గెట్ చేస్తున్నారంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.



**పరిగి నవంబర్ 12(ప్రజాక్షేత్రం):**

సురేష్ మా బీఆర్ఎస్ కార్యకర్త కాబట్టి నాతో రోజు మాట్లాడు తుంటాడు ఎందుకు అతనిని టార్గెట్ చేస్తున్నారంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్లలో సోమవారం ఫార్మా కంపెనీ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి జరిగిన విషయం పాఠకులకు విధితమే. లగచర్లలో పరిస్థితిని తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మధుసూదనాచారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వస్తుండగా మన్నెగూడ చెక్ పోస్ట్ వద్ద పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మన్నెగూడ పోలీస్ స్టేషన్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఫార్మా కంపెనీ విషయంలో గ్రామస్తులంతా తమ భూములు ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నారన్నారు. లగచర్ల గ్రామంలో బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారన్నారు. ఎందుకు కేవలం బి ఆర్ ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారంటూ ప్రశ్నించారు. మా బీఆర్ఎస్ కార్యకర్త సురేష్ రోజు వివిధ పనుల కోసం నాతో మాట్లాడుతుంటాడు అన్నారు. సురేష్ కు కూడా 7 ఎకరాల పొలం ఉందని అతనికి కూడా కడుపు మంట ఉందన్నారు. పొల్యూషన్ వచ్చే కంపెనీలు వద్దంటున్నామన్నారు. టెక్స్ టైల్స్, ఐటీ కంపెనీలు డెవలప్ అయ్యే కంపెనీలు పెట్టమంటున్నాము. పొల్యూషన్ వచ్చే కంపెనీలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

## పత్తి , ధాన్యం రైతులు మరియు అఖిలపక్ష రైతు సంఘం మరియు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**చంద్రుగొండ నవంబర్ 12 (ప్రజాక్షేత్రం) :**

అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు పత్తి రైతులు మరియు ధాన్య ము రైతులు అఖిలపక్ష రైతు సంఘం మరియు తెలుగు రైతు సంఘం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి మండల తహసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వనైనది చంద్రుగొండ మార్కెట్ యార్డ్ లో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని గతంలో 2001 నుండి 2021 వరకు పత్తి కొనుగోలు కేంద్రం ప్రభుత్వము %జజ× % ద్వారా కొనుగోలు చేసినది వెంటనే పత్తి ధర ఎంత 9000 రూపాయలు ధర పెంచి సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా ఎఫ్ సి ఐ కేంద్రం మరియు మార్కెట్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం రీ ఓపెన్ చేయాలని ధాన్యం కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ యార్డు చంద్రు గొండలో 10 ఎకరములు స్థలము ఉన్నది మరియు గోడౌన్స్ 5 6 ఉన్నాయి ప్లాట్ఫారాలు ఉన్నాయి వెంటనే పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐ కొనుగోలు కేంద్రం వ్యవసాయ శాఖ అధికారులు



జిల్లా కలెక్టర్ గారు వెంటనే ప్రారంభించాలని కోరు చున్నాము రైతులు బ్యాంకు రుణమాఫీలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఇట్లు తెలుగు దేశం పార్టీ మండల కమిటీ ఈ కార్యక్రమం లోపాల్గొన్న వారిలో వారాధి సత్యనారాయణ మండల అధ్యక్షులు చాపల మడుగు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సున్నం శోభన్ అధికార ప్రతినిధి విప్పర్ల వెంకటేశ్వర్లు సుందరయ్య అమలు యూనియన్ ప్రెసిడెంట్ సోమయ్య గౌరవ అధ్యక్షులు జి బాలు వేణు పద్దం వెంకటి చాపల మడుగు శ్రీను పి దాసు బి బద్రు ఎస్కె బాబు జహీరాలి మరియు రైతులు పాల్గొన్నారు

## మాజీ క్యాబినెట్ మంత్రివర్యులు, మాజీ ఎమ్మెల్యే నర్సప్ప 26వ వర్ధంతి ఘనంగా వేడుకలు

- ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్తాం
- అంటున్న కార్యకర్తలు

**మహబూబ్నగర్ 12 నవంబర్ (ప్రజాక్షేత్రం)**



మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామ నివాసి అయిన మాజీ క్యాబినెట్ మంత్రి వర్యులు, మాజీ ఎమ్మెల్యే నర్సప్ప 26వ వర్ధంతి సందర్భంగా పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తన కుమారుడు విజయకుమార్ మాట్లాడుతూ.. మా నాన్న రజాకార్ల సమయం లో కూడా పేద ప్రజలను అక్కున చేర్చుకునే వారని చెప్పారు వారికోసం పోలీస్ స్టేషన్లో మరియు జిల్లా ఎస్పీ లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే వారు అని చెప్పారు, మా నాన్న పెద్దగా చదువుకోకపోయినా ప్రజల పక్షాన నిక్కచ్చిగా పని చేశారని చెప్పారు. అంజయ్య కాబినెట్‌లో జౌళి శాఖ మంత్రిగా సేవలు అందించారని చెప్పారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాటం ప్రదీప్ గౌడ్ మరియు భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ నర్సప్ప సేవలు కొనియాడారు వారు చేసిన కృషిని ప్రజలు ఎల్లప్పుడూ మర్చిపోకుండా గుర్తు పెట్టుకునే విధంగా సేవలు చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు తదితరులు పాల్గొన్నారు...

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**అశ్వరావుపేట నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట మండలం అనంతారం సమీపంలోని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ రమణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యయాతిరాజు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం



**అశ్వరావుపేట నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

అశ్వరావుపేట మండలం ఆసుపాక కాలనీకి చెందిన పింగుల రాముకు చెందిన పూరిల్లు సోమవారం అగ్ని ప్రమాదానికి ఆహుతైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రూ.50 వేల నగదుతో పాటు సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ అమ్మవారి రాట మూహూర్తం



**విశాఖపట్నం, నవంబర్ 12(ప్రజాక్షేత్రం):**

నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరగబోయే మార్గశిరమాసోత్సవములు శుభారంభ సూచికగా జరుపబడు, "రాట మోహూర్తం" నేడు నిర్వహించబడినది. ప్రతి సంవత్సరము కార్తీక శుద్ధ ఏకాదశిరోజున రాట వేసి మార్గశిరమాసోత్సవములను శ్రీకారం చుట్టుట ఆనవాయితీగా వస్తున్నది. ఆ సాంప్రదాయం ప్రకారం నేటి ఉ..9.40 ని..లకు నాదస్వర సుస్వారాలతో, వేదపమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వ హించుట జరిగినది. తదుపరి రాట వేసిన అనంతరం రాట ముహూర్త కార్యక్రమములో పాల్గొన్న ముత్తైదువులకు తాంబూలం పంపిణీ చేయుట జరిగినది. నేటి నుండి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవ అత్యంత వైభవంగా నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేయుటకు ఆరంభించుట జరిగినది.ఈ రాట ముహూర్త కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యుల వంశీ కృష్ణ శ్రీనివాస్ వారి సతీమణి శ్రీమతి పద్మజ %ు% స్థానిక నాయకులు, ఆలయ ఉపకమీషనరు %ు% కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి కె. శోభారాణి, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీ సిహెచ్.వి. రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వర రావు, పర్యవేక్షకులు శ్రీ టి. తిరుపతి రావు, శ్రీ ఎం.వి.రమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM
బుధవారం 13 నవంబర్ 2024

## చిన్న శంకరంపేట గ్రామంలో జరిగిన హత్యలు చేసిన

# నిందితుల అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

### - జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం నవంబర్, 12.ప్రజాక్షేత్రం:**

మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి గత కొన్ని రోజుల క్రితం చిన్న శంకరంపేట గ్రామంలో జరిగిన హత్యల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్న శంకరంపేటలో జరిగిన గుర్తు తెలియని వ్యక్తుల హత్య మరియు దహనం కేసులలో తూప్రాన్ డి.ఎస్.పి.ఎస్. వెంకట్ రెడ్డి, రామాయంపేట సి.ఐ, ఆశం వెంకట్ రాజా గౌడ్, శంకరంపేట-ఆర్ ఎస్.ఐ, ఎ.నారాయణ , రామాయంపేట ఎస్.ఐ, ఆర్. బాలరాజు మరియు క్లూస్ టీం, సిసిఎస్ టీంలను 3 ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడాని నియమించడం జరిగింది వారి ఆద్వర్యంలో విచారణ ప్రారంబించి మంగళవారం ఉదయం శంకరంపేట పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పట్టుకుని పంచుల సమక్షంలో విచారించగ తాను తన నేరాలను ఒప్పుకుంటూ తన పేరు ఓట్టేం మల్లేశం అలియాస్ గొల్ల మల్లేశం అని తెలిపాడు . నేరస్థుడు 2013 సం.రంలో శంకరంపేట-ఆర్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన హత్య కేసులో 10 సం. రాలు జైలు శిక్ష పడగ 2017 సం.లో జైలు నుండి విడుదల అయ్యాడు ఆ తర్వాత 2017 సం.లో సెంట్రల్ జైలులో %Jr% అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఒకరిని వేదించగా వారు అతని పై దరఖాస్తు ఇవ్వగా కుషాయిగూడ పోలీస్ వారు వేదింపుల మరియు ఎస్ సి, ఎస్ టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకి పంపారు ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న నేరస్థుడు 2019 సం.లో కీసర పోలీస్ స్టేషన్ పరిది నేతాజీనగర్ లోని వారి ఇంట్లోకి ప్రవేశించి వారి ఇంటి ముందర వరండాలో ఉన్న ఒక వాషింగ్ మిషన్ మరియు ఇంటి మెయిన్ డోర్ కొన్ని వస్తువులు తగలబెట్టినాడు ఇట్టి కేసుని విచారించిన కీసర పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితుడు ఓట్టేంమల్లేశం అలియాస్ గొల్ల మల్లేశం ను పట్టుకుని జైలు పంపినారు. ఆ కేసులో జైలుకు వెళ్ళి 2022 సం.లో జైలు నుండి విడుదలైన తర్వాత కాచిగూడ నుండి నిజామాబాద్ వెళ్ళే రైల్ లల్లో అటు ఇటు తిరుగుతూ దొంగతనాలు చేస్తూ రైల్వే ప్లాట్ఫార్మ్ ల పై నివసిస్తూ ఉండేవాడు. నిందితుడు ఓట్టేం మల్లేశం అలియాస్ గొల్ల మల్లేశం రైళ్లల్లో మరియు ప్లాట్ఫార్మ్ లపై ఒంటరిగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని నేరాలు చేస్తుంటాడు. నిందితుడు ఒంటరిగా ఉన్న వాళ్ళను పరిచయం చేసుకొని వారితో స్నేహం చేసి వారికి మద్యం తాగించి ఆకారణంగా హత్యలు చేస్తుంటాడు. ఇలా హత్యలు చేసి వారి వద్ద ఉన్న వస్తువులను తన అన్న ఓట్టేం రమేష్ అలియాస్ గొల్ల రమేష్, ఇచ్చేవాడు. ఈ క్రమంలో తేదీ 22.10.2024 నాడు నిందితుడు ఓట్టేం మల్లేశం అలియాస్ గొల్ల మల్లేశం నిజామాబాద్‌లో గల లేబర్ అడ్డ వద్ద నవీన్, అనే వ్యక్తిని పరిచయం చేసుకొని అతన్ని రైల్లో మీర్జాపల్లి రైల్వే స్టేషన్ కు తీసుకొచ్చి, అక్కడి నుండి చిన్న శంకరంపేట లోని వైన్స్ కు తీసుకొచ్చి అక్కడ అతనికి మద్యం తాగించి చిన్న శంకరంపేటలో గల ప్రభుత్వ హాస్పిటల్ పి ఎహ్ సి వెనుక వైపు గల కారిడార్ వద్దకు తీసుకొచ్చి బండ రాయితో కొట్టి చంపి కాల్చివేసినాడు. ఆ తర్వాత తేదీ 03.11.2024 నాడు నిందితుడు ఓట్టేం మల్లేశం అలియాస్ గొల్ల మల్లేశం ఇందలవాయి రైల్వే స్టేషన్ ప్లాట్ఫుర్మ్ పై కొమ్రే స్వామి అను వ్యక్తిని పరిచయం చేసుకొని అతన్ని రైల్లో మీర్జాపల్లి రైల్వే స్టేషన్ కు తీసుకొచ్చి, అక్కడి నుండి చిన్నశంకరంపేటలో గల వైన్స్ కు తీసుకొచ్చి అక్కడ అతనికి మద్యం తాగించి అక్కడి నుండి కొమ్రే స్వామిని చిన్న శంకరంపేటలోని పద్మనాభ స్వామి గుట్ట వద్ద గల బస్ షెల్టర్ కు తీసుకొచ్చి అక్కడ బండ రాయితో కొట్టి చంపి కాల్చివేసినాడు. మంగళవారం ఈ కేసులోని నిందితుల ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నాము అని తెలిపినారు.

**నిందితుల వివరాలు**

A1. ఓట్టేం మల్లేశం అలియాస్ గొల్ల మల్లేశం, తండ్రి: మల్లయ్య, వయస్సు : 32 సంవత్సరములు, కులంబీ గొల్ల, వృత్తి: లేబర్, నివాసము: రుద్రారం గ్రామము, శంకరంపేట-ఆర్ మండలం, మెదక్ జిల్లా మరియు దొంగ సొత్తు తీసుకున్న అతని అన్న

A 2. ఓట్టేం రమేష్ అలియాస్ గొల్ల రమేష్, తండ్రి: మల్లయ్య, వయస్సు : 40 సంవత్సరములు, కులంబీ గొల్ల, వృత్తి: ఆటోడ్రైవర్ , నివాసము: రుద్రారం గ్రామము, శంకరంపేట-ఆర్ మండలం, మెదక్ జిల్లా

**మృతుల వివరాలు**

నవీన్, వయస్సు: 24 సం.లు, నివాసం: పోసానిపేట గ్రామం, రామారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా
కొమ్రే స్వామి, వయస్సు: 39 సం.లు , నివాసం: కుర్ణపల్లి గ్రామం, ఎడపల్లి మండలం, నిజామాబాద్ జిల్లా



**నిందితుల వద్ద స్వాదీన పరచుకున్న వస్తువులు**

ఒక గోల్డ్ రింగ్, ఒక గోల్డ్ చైన్, 5 మొబైల్ ఫోన్స్ ఒక ల్యాప్ టాప్ ఒక సుత్తి

**నిందితుడు చేసిన నేరాల వివరాలు**

1.తేదీ 22.10.2024 నాడు నిందితుడు ఓట్టేం మల్లేశం ఏ గొల్ల మల్లేశం నిజామాబాద్‌లో గల లేబర్ అడ్డ వద్ద నవీన్, వయస్సు: 24 సం.లు, నివాసం: పోసానిపేట గ్రామం, రామారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా అను వ్యక్తిని పరిచయం చేసుకొని అతన్ని రైల్లో మీర్జాపల్లి రైల్వే స్టేషన్ కు తీసుకొచ్చి, అక్కడి నుండి శంకరంపేట-ఆర్ వైన్స్ కు తీసుకొచ్చి అక్కడ అతనికి మద్యం తాగించి శంకరంపేట-ఆర్ ప్రభుత్వ హాస్పిటల్ (పీహెచ్ సి ) వెనుక వైపు గల కారిడార్ వద్దకు తీసుకొచ్చి బండ రాయితో కొట్టి చంపి కాల్చినాడు. 2.తేదీ 03.11.2024 నాడు నిందితుడు ఓట్టేం మల్లేశం ఏ గొల్ల మల్లేశం ఇందలవాయి రైల్వే స్టేషన్ ప్లాట్ఫుర్మ్ పై కొమ్రే స్వామి, వయస్సు: 39 సం.లు , నివాసం: కుర్ణపల్లి గ్రామం, ఎడపల్లి మండలం, నిజామాబాద్ జిల్లా అను వ్యక్తిని పరిచయం చేసుకొని అతన్ని రైల్లో మీర్జాపల్లి రైల్వే స్టేషన్ కు తీసుకొచ్చి, అక్కడి నుండి శంకరంపేట-ఆర్ వైన్స్ కు తీసుకొచ్చి అక్కడ అతనికి మద్యం తాగించి శంకరంపేట-ఆర్‌లో పద్మనాభ స్వామి గుట్ట వద్ద గల బస్ షెల్టర్ కు తీసుకొచ్చి బండ రాయితో కొట్టి చంపి కాల్చినాడు. తదుపరి విచారణలో 3.తేదీ: 10.09.2024 నాడు నిందితుడు ఓట్టేం మల్లేశం గొల్ల మల్లేశం కాచిగూడ రైల్వే స్టేషన్ లో రైల్ ఎక్కి రాత్రి సమయంలో నిద్రపోతున్న ఒక వ్యక్తి వద్ద నుండి ల్యాప్టాప్ మరియు ఫోన్ దొంగలించి వాటిని తన అన్న ఓట్టేం రమేష్ ఏ గొల్ల రమేష్ కు ఇచ్చినాడు. 4.తేదీ 31.10.2024 నాడు నిందితుడు ఓట్టేం మల్లేశం ఏ గొల్ల మల్లేశం కాచిగూడ ట్రైన్లో ఒక వ్యక్తిని సుత్తితో కొట్టి అతని వద్ద నుండి మొబైల్ ఫోన్, బంగారు చైన్, బంగారు ఉంగరం, వెండి బ్రాసలేట్, వెండి ఉంగరం దోచుకొని బంగారు చైన్, బంగారు ఉంగరం తన అన్న ఓట్టేం రమేష్ ఏ గొల్ల రమేష్ కు ఇచ్చినాడు.ఈ సంధర్భంగా రెండు హత్య కేసులను ఛేదించిన సిబ్బందిని జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

**కేసును ఛేదించిన అధికారులు**

.ఎస్. వెంకట్ రెడ్డి , డి.ఎస్.పి, తూప్రాన్. .ఆశం వెంకట్ రాజా గౌడ్ , సి.ఐ, రామాయంపేట .ఎ.నారాయణ , ఎస్.ఐ, శంకరంపేట-ఆర్,శ్రీ.ఆర్. బాలరాజు , ఎస్.ఐ, రామాయంపేట,

**సిబ్బంది వివరాలు**

కానిస్టేబుళ్ళు 1.జి . భాస్కర్, 2. . రాజశేఖర్, 3. ప్రవీణ్, 4.. శ్యామ్, 5. .కే . రాజు, 6. ఎం .రాజు,7. నాగభూషణం, 8. వెంకటేష్, 9. అశోక్, 10 .సాజిద్ అలీ, 11 . .లక్ష్మణ్, 12. నర్సింలు, 13. శివరాజ్ గౌడ్, 14. సీసీఎస్ , 15. ప్రశాంత్. 16 దత్తు , క్లూస్ టీమ్ 17. ఫయాజ్ అలీ, 18. శ్రీధర్ గౌడ్ 19. లక్ష్మీకాంత్. 20. యాదగిరి 21.ఎహ్ జి - విట్టల్

## అధికారుల భుజాల మీద తుపాకీ పెట్టి రైతులను కాల్చే ప్రయత్నం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### - బి ఆర్ స్ పార్టీ నాయకులు పడిగళ్ల అశోక్

**వికారాబాద్ 12 నవంబర్ (ప్రజాక్షేత్రం)**



వికారాబాద్ జిల్లా నిన్న లగడచర్ల గ్రామంలో కలెక్టర్ పైనా ప్రభుత్వ ఉద్యోగుల పైన జరిగిన దాడి దురదృష్టకరం శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేయాలి లగచర్ల గ్రామాల ప్రజలు గత మూడు నెలలుగా మా భూములు మాకేం ముద్దు ఫార్మా కంపెనీలు వద్దు అనే స్లోగన్ తో సుధీర పోరాటం చేస్తున్న విషయం తెలిసిందిరేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో రైతుల అభిప్రాయాలు వాళ్ళ స్థితిగతులు తెలుసుకోకుండా పదేపదే పోలీసులను ఉపయోగించి మొండిగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నందుకే రైతులు ఆగ్ర ఆవేశాలకు ఈ ప్రభుత్వమే అవకాశం కల్పించిందినిన్న అక్కడ జరిగిన దాడిని ప్రతిపక్ష పార్టీల మీద మోపి రైతులను కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టి జైలుకు పంపి భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్న ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు నిన్న జరిగిన ఘటనలో టిఆర్ఎస్ పార్టీ బయట వ్యక్తులు ఎవరూ లేరు ఆ గ్రామానికి చెందిన రైతులు మాత్రమే ఉన్నారుఅయినా ప్రజల ఆలోచనలను ప్రజల మూడును తెలుసుకోవడంలో పోలీస్ ఇంటలిజెన్స్ వ్యవస్థ హెూం శాఖ మంత్రి రేవంత్ రెడ్డి పూర్తి విఫలం వల్లనే ప్రజల ఆగ్ర ఆవేశాలను పసిగట్టలేక అక్కడికి వెళ్లిన అధికారుల పైన దాడులు జరిగాయి భూములు కోల్పోతున్న రైతులు ఎస్టీలు దళితులు అధిక సంఖ్యలో ఉన్నారు గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం మూడు వేల ఎకరాలు భూమి సేకరించి రైతులను ఒప్పించి మెప్పించి సిద్ధంగా ఉన్న భూములను వదిలేసి రేవంత్ రెడ్డి కొడంగల్ రైతుల భూముల పైన ఎందుకు ఇంత కక్ష అక్కడ జరిగిన ఘటనని ఆగ్ర ఆవేశాలతో జరిగిన ఘటనగా చూడాలి తప్ప రాత్రిలో విద్యుత్తు సరఫరా ఆపేసి ఇంటర్నెట్ సేవలు బంద్ చేసి ఆ ప్రాంతాన్ని దిగ్బంధం చేసి రైతులను భయభ్రాంతులకు చేయడం సరైనది కాదునిజంగానే పని కట్టుకొని ఉద్దేశపూర్వకంగా ఒకరిద్దరూ ప్రణాళిక బద్ధంగా దాడికి పాల్పడ్డట్లు సాక్షాలు ఉంటే వాళ్ళని చట్టపరంగా శిక్షించండి కానీ దాన్ని చూపి మొత్తం రైతులను దగా చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు



## కార్తీక మాసం సందర్బంగా ఉమామహేశ్వరి దేవాలయంలో దీపారాధన

### - పి,రమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కార్తీక దీపాలు



**నర్సాపూర్ నియోజకవర్గ0 శివ్వంపేట. నవంబర్, 12. (ప్రజా క్షేత్రం)**

నర్సాపూర్ నియోజవర్గం శివ్వంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో లక్షదీపర్చిన నిర్వహించారు. లక్ష కార్తీకదీప లు వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, మరియు పట్లోళ్లరమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా పుణ్య దంపతులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి హుండీ ఆదాయం లెక్కింపి

### - 7నెలల ఆదాయం 1.37.076 రూపాయలుజి



**నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట. నవంబర్, 12. (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండలం సికింద్లపూర్ గ్రామ శివారులో స్వయంబుగా వెలసిన శ్రీ లక్ష్మి నరసంహ స్వామి ఆలయం 7నెలల హుండీ లెక్కింపు జిల్ల దేవాదయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వాహన అధికారి శశిధర్, జూనియర్ సహాయకులు నరసింహ రెడ్డిల సమక్షంలో హుండీ ఆదాయం లెక్కింపగా 1.37.076 (ఒక్క లక్ష ముప్పై ఏడు వేల డెబ్బై ఆరు రూపాయలు )వచ్చాయని ఆలయ ఈ ఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామస్థులు ఉన్నారు

## 102వ ధరూర్ జాతర నేడే ప్రారంభం

### - మొదటిరోజు మొదటి ఆరాధనలో పాల్గొన్న బంట్వారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యన్.నర్సిములు..



**వికారాబాద్, ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా దోర్నాల గ్రామ ప్రాంతంలో ఈ యొక్క క్రిస్టియన్ జాతర నిర్వహించబడును. ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో నిర్వహించ బడుతుంది.ఈరోజు మొదటిరోజు ప్రారంభఆరాధనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహులు ప్రభువు ప్రార్థనలో పాల్గొనడం జరిగింది.ఈ జాతరకు వందల కిలోమీటర్లు కాలినడకన పాదయాత్ర ద్వారా వస్తారు. క్రిస్టియన్ సోదరులు తమ హృదయాలలో అనుకున్నది జరిగితే ఈ జాతరకు పాదయాత్ర చేస్తారు.ఐదు రోజులపాటు జరిగే ఈ జాతరకు కులమత బేధాలు లేకుండా లక్షలాదిమంది తరలివస్తారు మొదటి రోజు నుండి ఐదు రోజుల వరకు గుడారాలు వేసుకుని ప్రార్థన చేసుకుంటూ భజనల ద్వారా పాటలు ద్వారా ఆ యొక్క ప్రభును మహిమ పరుస్తారు. ఈరోజు జాతర కమిటీ వారు జాతరను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా బంట్వారంమండలం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీరా ఇస్సాక్, వెంకటయ్య, సుదర్శన్, ఏలియా తదితరులు పాల్గొనడం జరిగింది.

## విప్‌లుగా గణబాబు, వేపాడ చిరంజీవి

**విశాఖపట్నం, నవంబర్ 12(ప్రజాక్షేత్రం):**



శాసనసభ విప్‌గా విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబును ప్రభుత్వం నియమించింది. శాసన మండలిలో విప్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గణబాబు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలవగా.. 2017 నుంచి 2019 వరకు విప్ గా పనిచేశారు. వేపాడ చిరంజీవి 2023 మార్చిలో జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో గెలుపొందారు.

## 88వ వార్డులో పలు అభివృద్ధి పనులను

# పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం, నవంబర్ 12(ప్రజాక్షేత్రం):**




వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పిసంపత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ పరిధిలోని 6వ జోన్ 88వ వార్డు పరిధిలో దువ్వాడ, ఉప్పర కాలనీ, ఇందిరానగర్, కొత్తూరు, నంగినారపాడు, గంగవరం, సత్తివానిపాలెం, వెదురల్ల నరవ, నరవ తదితర ప్రాంతాలలో ఆ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడుతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ స్థానిక సమస్యలను కమిషనర్ కు వివరించగా, కమిషనర్ స్పందిస్తూ దువ్వాడ సెక్టార్ I లో రోడ్డు విస్తరణ, కాలువల నిర్మాణానికి ప్రతిపాదన లు చేస్తూ, %బాజ్జు% యాజమాన్యానికి వారి రక్షణ గోడ మార్పు చేయుట కొరకు ఒక లేఖను తయారు చేయాలని ఎసిపి వెంకట్రావును ఆదేశించారు. ఉప్పర కాలనీ రహదారి మరమ్మత్తులు, ఇందిరానగర్ కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా సిసి రోడ్డు, బిటి రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కొత్తూరు రోడ్డు విస్తరణ చేస్తూ తారు రోడ్డు ఏర్పాటుకు, రోడ్డు పక్కన నీరు నిల్వ వున్న ప్రాంతంలో కాలువ నిర్మాణానికి వెదురల్ల నరవ నుండి చైల్డ్ ఫైత్ మిషన్ (మెట్ట) వరకు రోడ్డు వెడల్పు తారు రోడ్డు ఏర్పాటు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. చైల్డ్ ఫైత్ మిషన్ నుండి నంగినారపాడు మరియు జడ్పీ హైస్కూల్ వరకు పూర్తయిన రోడ్డు వెడల్పులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నందినారపాడు కల్వర్టు నిర్మాణ పనులు, సత్తివాణి పాలెం రోడ్డు విస్తరణ, నరవ వాటర్ బాడీ సుందరీ కరణ, వాకింగ్ ట్రాక్ పనులు మొదలైనవి అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ అధికారులతో చర్చించి పనులు ప్రతిపాదించాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును ఆదేశించారు. గంగవరం రోడ్లులో విద్యుత్ దీపాల పునరుద్దరన పనులు చేపట్టాలని అలాగే స్థానిక ప్రజలు తాగునీటి సమస్య అధికంగా ఉందని, బోర్లు మరమ్మతులయ్యాయని తెలపగా నీటి సమస్య పై చర్యలు చేపట్టకపోవడంతో సహాయక ఇంజనీరు శ్రీనివాసుపై కమీషనరు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే గంగవరం కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరించాలని సహాయక ఇంజనీర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 6వ జోన్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి, కార్యనిర్వాక ఇంజనీరు అప్పారావు, ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ ఇందల రమణ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డంగా ఉన్న చెట్టును తొలగించిన కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్

**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక0 నవంబర్ 12 ప్రజాక్షేత్రం:**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలోని క్రషర్కు వెళ్లే దారిలోన హైవేకు ఆనుకొని చెట్టు ఉండడం వలన అనేక యాక్సిడెంట్లు అవుతున్నాయని



కలెక్టర్ గారి ఆదేశాలను సారం ఎవరికి యాక్సిడెంట్లు జరగకుండా ఉండాలని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ పర్మిషన్ తీసుకొని చెట్టును తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వడ్లకి తేమ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి మద్దతు ధర కల్పించాలి

- పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్



నాంపల్లి నవంబర్ 12(ప్రజాక్షేత్రం):

వరి తేమ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డులో వడ్ల కుప్పలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలని వరి తేమ లేకుండా కొనుగోలు చేయాలని అన్ని వొడ్లను తీసుకోవాలని ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అందుకే తేమా శాతం చూడ కుండా కొనుగోలు చేసుకోవాలని ఓట్లు రైస్ మిల్లర్లతో మాట్లాడి త్వరగా లారీలు లారీలు వచ్చే విధంగా చూడాలని వర్షాలు వస్తే పట్టాలు లేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు మద్దతు ధర కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం)మహాసభల నిర్వహణ జరుగుతుందని అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత కార్యక్రమాలని సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాంపల్లి మండల కార్యదర్శిల నాంపల్లి చంద్రమౌళి మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీ లేదు గిర్చీ లేదు... కింద కూర్చొని రాసుకో...



కుత్బుల్లాపూర్ నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):

నమస్తే మేడం, నమస్తే సార్ మేము ప్రభుత్వం నుండి వచ్చాము... సమగ్ర కుటుంబ సర్వే కోసం మీ వివరాలు నమోదు చేసుకునేందుకు వచ్చాము మేడం... మాకు సహకరించండి.... అంటూ నిజాంపేట్ లో సర్వే సిబ్బంది ప్రజలను బతిమిలాడుతూ విధులు చేపడుతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31,32 వార్డులలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న సర్వే సిబ్బందిని ప్రజలు అవమానించి పంపుతున్నారు. మంగళవారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో సమగ్ర కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్ ఓ ఇంటికీ వెళ్లి మేడం కొంచం కుర్చీ ఇస్తారా కూర్చొని మీ వివరాలు రాసుకుంటాం...అని అడగగా ఆమెను ఆ కుటుంబ సభ్యులు కసురుకున్నారు. కుర్చీ లేదు... గిర్చీ లేదు...కింద కూసోని రాసుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో ఆమె చేసేది లేక నేలపై కూర్చొని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుని వచ్చారు. ఇలా కొందరు ప్రజలు సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్ అధికారులపై చిన్న చూపు చూడడంపై సర్వే సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లాగచెర్లలో జిల్లా అధికారులపై దాడి హేమమైన చర్య రైతులకు ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉండే కంపెనీలు నిర్మాణాలు చేపట్టారాదు రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి బలవంతపు భూసేకరణ చెయ్యవద్దు.

- 2013 భూ నిర్వాసితుల చట్టం ప్రకారం రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా అధికారులకు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది




వికారాబాద్ 12 నవంబర్ (ప్రజాక్షేత్రం)

వికారాబాద్ జిల్లా సిపిఎం కార్యాలయంలోని ఈ సందర్భంగా మాట్లాడుతూ లగచెర్ల లో జిల్లా అధికారులపై దాడి హేమమైనా చర్య, ఈ సందర్భంలో ప్రభుత్వం రైతులపై నిర్బంధం సరైంది కాదు. ప్రభుత్వం రైతులతో మధ్యవర్తుల తో బేరసారాలు చెయ్యడం సరైంది కాదు రైతులను ఒపించి భూములు సేకరణ చేసి, 2013 చట్టం ప్రకారం భూమికి భూమి, ఇవ్వాలి. మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వ పరిహారం ఇవ్వాలని, కోటుంబంలో ఉద్యోగాలు ఇవ్వాలని,ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. రైతులకు పేదలకు నష్టం కలిగించే కంపెనీలు ప్రభుతం నిర్మాణాలు ప్రమాద కరంగా లేకుండా చేపట్టాలని, భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు డిమాండ్ చేశారు.

# కేసులను తప్పుదోవ పట్టించే యత్నం

- ఢిల్లీలో ఫిర్యాదులతో కెటిఆర్ హైడ్రామా
- కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ కానున్న రేవంత్



న్యూఢిల్లీ,నవంబర్12ప్రజాక్షేత్రం:

మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు కెటిఆర్ ఢిల్లీ మెట్లెక్కారు. బిజెపిపై నమ్మకం లేదంటూనే, అదే ప్రభుత్వానికి జఫిర్యాదులు మోసుకెళ్లారు. తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ పదకొండు నెలల రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని ఆయన వలపోస్తున్నారు. ఈక్రమంలో ఢీల్లీకి వెళ్ల అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. మొత్తంగా ఇన్ని రోజులు తెలంగాణకే పరిమితమైన కుంభకోణాల రాజకీయం ఇప్పుడు ఢిల్లీ చేరింది. తెలంగాణకు చెందిన కీలకమైన ముగ్గురు వ్యక్తులు హస్తినలో మకాం వేసారు. ఎవరి పనుల మీద వారు ఢిల్లీ వెళ్లినా రాజకీయ కోణంలో కొంత ఆసక్తి కలుగుతోంది. రాజకీయం ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చెప్పలేం. ఇప్పటికే రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫిర్యాదు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి హస్తిన వెళ్లారు. మరోవైపు గవర్నర్ ఢిల్లీ పర్యటన అనేక చర్చలకు దారి తీస్తోంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి హడావిడి చేస్తున్న సమయంలోలోనే సీఎం రేవంత్ రెడ్డి కూడా మగంళవారం ఢిల్లీ పర్యటన ఆసక్తిని రేపుతోంది. దీపావళి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీలో చాలా పెద్ద చర్చ జరుగుతోంది. మరోవైపు త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ అభ్యర్థులను కూడా ఖరారు చేయాల్సి ఉంది. వీటితోపాటు ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు ఏకంగా కేంద్రమంత్రులకే ఫిర్యాదులు కూడా చేసింది. ఇన్ని అంశాలు ప్రచారంలో ఉండగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం ఆసక్తిని కలిగిస్తోంది. కేవలం అధిష్టానం పెద్దలను కలవడానికే ఢిల్లీకి వస్తున్నారని అందరికీ తెలిసిందే. ఈ మధ్య మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి ఏమైనా ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీలో ఉండగానే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఢిల్లీ వెళ్లడం చర్చనీయాంశం అవుతోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేం దుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్కు దర్యాప్తు సంస్థలు విన్నవించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. ఈ విషయంపై ఇంకా గవర్నర్ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఈ అంశంపై క్లారిటీ కోసం ఢిల్లీ వెళ్లారా లేకుంటే సాధారణంగా వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మొత్తంగా రేవంత్పై ఆరోపణలతో తమ తప్పులను కప్పిపుచ్చుకునే భారీ యత్నాల్లో కెటిఆర్ ఉన్నారు. ఆయన ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికే వెళ్లారని మంత్రులు పొన్నం, పొంగులేటిలు ఇప్పటికే ఆరోపించారు.

## అయ్యప్ప అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 12(ప్రజాక్షేత్రం):

ఎరుమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం సమీపంలో పోర్టు హాస్పిటల్ ఎదురుగా నిర్వహిస్తున్న అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నప్రసాదం(బిక్ష ) కార్యక్రమంలో వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు మంగళవారం పాల్గొని మాలధరించిన స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు గారు మట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ప్రతీసంవత్సరం మండలం కాలం నిర్వహించడం చాలా అభినందనీ యమన్నా రు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ భానాల శ్రీనివాస రావు, 50 వార్డు కార్పొరేటర్ వి.ప్రసాద్,ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్‌పై దాడి కేసు..

- నిందితులకు రిమాండ్





వికారాబాద్ నవంబర్ 12 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. జిల్లాలోని లగచర్లలో నిన్న కలెక్టర్‌పై కొంతమంది రైతులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఫార్మా సిటీకి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్‌పై దాడి జరిగింది. ఈ కేసులో నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించిన పోలీసులు వారిని కొడంగల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. అనంతరం జడ్జి వారికి రిమాండ్ విధించారు. నిన్న మొత్తం 55 మంది రైతులను పరిగి పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. ఆ తర్వాత 39 మంది రైతులను విడుదల చేశారు. 16 మందిని మరింత లోతుగా విచారించి వైద్య పరీక్షలకు పంపించారు. ఇదిలా ఉండగా, ఈ దాడి ఘటనను తెలంగాణ పోలీస్ విభాగం తీవ్రంగా పరిగణిస్తోంది. అధికారులపై దాడి చేసిన వారితో పాటు గ్రామస్థులపై కూడా కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సురేశ్‌ది బీఆర్ఎస్ పార్టీగా గుర్తించారు. మణికొండలో ఉండే అతను పక్కా ప్రణాళికతో లగచర్లకు వచ్చి గ్రామస్థులను రెచ్చ గొట్టిన ట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులతో ఆడుకుంటుంది

- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్




హైదరాబాద్, నవంబర్ 12ప్రజాక్షేత్రం:

పత్తి, వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటున్నది. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కొనుగోళ్లు జరపకుండా పథకం ప్రకారం రైతులను దళారీలకు, మిల్లర్లకు వదిలేశారని విమర్శించారు. దీని వెనుక వందల కోట్ల అవినీతి జరిగింది. ప్రభుత్వంలో మంత్రులు దళారులు, మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ పండిన ప్రతి గింజను కొన్నారు. నల్గొండ జిల్లా మంత్రి రైతుల వద్ద ధాన్యం కొనకుండా అధికారులను బెదిరించారు. జిల్లా మంత్రి దళారులతో కుమ్మక్కై వందల కోట్లు వసూలు చేశారన్నారు. 2014 కు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎందుకు దోపిడీకి గురి అవుతున్నారో సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటి వరకు ఒక్క గింజ సన్న వడ్లు ప్రభుత్వం కొనలేదని, సమాధానం చెప్పడానికి అధికారులు భయపడుతున్నారని తెలిపారు. ప్రజలు మర్చిపోయారు అంటున్న కేసీఆర్‌ను చూసి రేవంత్ రెడ్డికి ఎందుకు భయం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు మొదలయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారని చెప్పారు. కలెక్టర్ మాపైన దాడి జరగలేదని చెప్పారు. ప్రభుత్వం కేసులు ఎందుకు పెడుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలని హితవు పలికారు. కొడంగల్ నియోజకవర్గంలో అధికారులను అడ్డుకోవాలని బీఆర్ఎస్ పిలుపు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఢిల్లీకి 25 సార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఎవరి కాళ్లు మొక్కారో ప్రజలకు తెలుసన్నారు. కేటీఆర్ ఢీల్లికి వెళ్లింది కాంగ్రెస్, బీజేపీ పార్టీల బండారం బయటపెట్టడానికి అని పేర్కొన్నారు. ఎవిడెన్స్ కోసం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దానికి మాజీ ఎమ్మెల్యేలు సమాధానం ఇస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రిపై జరిగిన ఈడీ రైడ్స్ ను ఎందుకు బయటపెట్టలేదు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయమన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు

- కొల్చారం మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ పర్యవేక్షణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గం నవంబర్ 12 (ప్రజా క్షేత్రం)

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గం కొల్చారం మండలంలో మండలంలో పర్యటించిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఎంపీడీవో కృష్ణవేణి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వే పై సందే హాలు, అపోహలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వా ములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మంగళవారం , కొల్చారం మండల కేంద్రంలో కుటుంబ సర్వే ను సంబంధిత మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించిన సందర్శించి, పర్యవేక్షిం చారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజూ సర్వే నివేదికలను సమర్పించాలని, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, కోడ్ ల వారీగా ప్రతి ఫార్మ్ ను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలనిసమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాల ని, తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న దొడ్డు రకాల వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నేచర్ మిషన్ తేడాను అధికారులు తనిఖీ చేసి రైతులకు న్యాయం చేయాలి



సంగారెడ్డి జిల్లా అక్టోర మండలం నవంబర్ 12 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ వాయిలాల నర్సింలు యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇస్తాం అని చేసి ఇప్పుడు సన్నాలకు మాత్రమే బోనస్ ఇవ్వడం రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బిఆర్ఎస్ హత్నూర మండలఎంపీపీ నరసింహులు యాదవ్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్నం వడ్లతో పాటు దొడ్డు రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని కోరారు. మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారు రైతులు వారి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాచర్ మిషన్ తో ధాన్యం తేమశాతం పరిశీలించడంలో తేడాలు వస్తున్నాయని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని బిఆర్ఎస్ పార్టీ హత్నూర మండల మాజీ ఎంపీపీ నర్సింలు యాదవ్ హెచ్చరించారు.




ప్రజాక్షేత్రం

బుధవారం 13 నవంబర్ 2024

# రష్మిక.. బౌండరీలు దాటేస్తున్న గ్లామర్ డోస్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న హీరోయిన్ గా ఎన్ని హిట్స్ అందుకున్నా కూడా తన ఫ్యాషన్ స్టైల్‌తో ఒక కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇటీవల గ్రాజియా మ్యాగజైన్ కవర్ ఫోటోలో కనిపించిన రష్మిక, కేవలం గ్లామర్ పరంగా మాత్రమే కాకుండా, తన గ్లామర్ తో ఇతర ఇండస్ట్రీలో కూడా క్లిక్కయ్యేలా దర్శనమిచ్చింది. ఈ ఫోటోలో ఆమె డబుల్ స్ట్రాప్ సిల్క్ వెల్వెట్ డ్రస్, లేస్ డిజైన్, గోల్డ్ స్టడ్స్‌తో కూడిన చోకర్ ధరించి స్టన్నింగ్ లుక్‌లో ఉన్నారు.గ్రాజియా బ్రాండ్‌తో పర్ఫెక్ట్ స్టైల్ కంప్లీట్ చేయడమే కాకుండా, తన అభిరుచిని వినూత్నంగా ప్రదర్శించారు. 'కిరాక్ పార్టీ' మూవీతో కెరీర్ ఆరంభించిన రష్మిక, తెలుగు ఇండస్ట్రీలో 'ఛలో', 'గీతా గోవిందం', 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో స్టార్‌డమ్ ను అందుకున్నారు. 'పుష్ప' మూవీతో ఆమె నేషనల్ క్రష్ గా పేరు సంపాదించారు. ప్రస్తుతం టాలీవుడ్ తో పాటు బాలీవుడ్‌లోనూ అవకాశాలు అందుకుంటున్న ఈ కన్నడ బ్యూటీ, తన కష్టపడే ధోరణి, ఫ్యాన్ ఫాలోయింగ్ తో ప్రేక్షకులకు మరింత చేరువవుతున్నారు. సెలబ్రిటీ స్టేటస్ లో ఉన్నప్పటికీ, రష్మిక తన ఫేమ్‌ను సమర్థవంతంగా హ్యాండిల్ చేస్తూ అందరికీ ఇన్స్పిరేషన్ గా నిలుస్తున్నారు. "ఫేమ్‌కి బాధ్యత ఉంది" అని రష్మిక ప్రతిసారి చెబుతోంది. ఫ్యాషన్ లోను, లైఫ్ స్టైల్ లోను తనకు నచ్చిన విధంగా ముందుకు సాగుతున్నారు. తాజా గ్రాజియా కవర్ ఫోటోలో ఆమె వ్యక్తిత్వం ఎంత బోల్డ్ గా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బిజీ షెడ్యూల్‌లో బాలీవుడ్ స్టార్ హీరోలతో పాటు సౌత్ ఇండస్ట్రీలోనూ ఆమె మంచి ప్రాజెక్టులలో నటిస్తూ, డబుల్ షిఫ్ట్ లలో పనిచేస్తున్నారు. ప్రస్తుత కాలంలో అందరికీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఒక సవాల్. కానీ రష్మిక మాత్రం, అంకితభావంతో నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ పాన్ ఇండియా స్టార్ కి ఇండస్ట్రీలోని పెద్ద ప్రాజెక్ట్‌లు క్యూ కడుతున్నాయనే చెప్పాలి, బాలీవుడ్ లో 'యానిమల్' తో ఇప్పటికే బిగ్ హిట్ అందుకుంది. ఇక ప్రస్తుతం హిందీలో 'చావా', తెలుగులో కుబేర సినిమాలు చేస్తోంది.

# వావ్.. అషురెడ్డి అందాల బీభత్సం

సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ కలిగిన టాలీవుడ్ భామ అషురెడ్డి ఇటీవల కాలంలో హాలిడేస్‌ను ఎంజాయ్ చేస్తూ సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. ఆమె ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసినా కూడా అందులో గ్లామర్ డోస్ హై లెవెల్లోనే హైలెట్ అవుతోంది. ప్రస్తుతం పోర్చుగల్‌లోని లిస్బన్ వీధుల్లో తన అందం, గ్లామర్‌తో రచ్చ చేస్తోంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. బ్లూ కలర్‌లో స్లిమ్-ఫిట్ అవుట్‌ఫిట్ ధరించిన ఆమె, అద్భుతమైన బ్యాక్‌డ్రాప్‌తో తీసుకున్న ఈ ఫోటోషూట్‌లో సింపుల్ పర్ల్ నెక్లెస్‌తో మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఈ స్టన్నింగ్ లుక్స్‌తో అషురెడ్డి తన ప్రత్యేక గ్లామర్‌ను మరోసారి ప్రదర్శించింది. అషురెడ్డి కెరీర్ ప్రారంభంలో జూనియర్ సమంతగా గుర్తింపు పొందినా, తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను అందుకుంటోంది. బిగ్‌బాస్ షోలో పాల్గొన్న తర్వాత ఆమె పాపులారిటీ మరింత పెరిగింది. ఆ తరువాత ఆర్జీవీతో చేసిన బోల్డ్ ఇంటర్వ్యూ, ఆమెకు ఊహించని క్రేజ్ తీసుకొచ్చింది. ఇప్పుడు, బాలీవుడ్ స్థాయిలో గ్లామర్ షో చేస్తూ, సౌత్ ఇండస్ట్రీలో ఆమె తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో క్రమం తప్పకుండా గ్లామరస్ ఫోటోషూట్లను పంచుకుంటూ తన ఫ్యాన్స్‌ను ఎప్పటికప్పుడు అలరిస్తుంది. ఈ లిస్బన్ ట్రిప్‌లో బ్లూ డ్రెస్సులో తీసుకున్న ఫోటోలతో అషురెడ్డి తన స్టైలింగ్ సెన్స్‌నీ మరింతగా ఎలివేట్ చేసింది. లిస్బన్ వీధుల్లో పోర్చుగీస్ సిటీలో తీసుకున్న ఈ ఫోటోలు వావ్ అనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ కూడా ఆమె ఈ గ్లామర్ షోపై స్పందిస్తూ, ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. "ఒకప్పటి జూనియర్ సమంత ఇప్పుడు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది" అంటూ నెటిజన్లు కామెంట్లతో ప్రశంసిస్తున్నారు. బోల్డ్ లుక్స్‌లో చూపు సలపనంత అందం అందిస్తున్న అషురెడ్డి, ప్రస్తుతానికి సౌత్ ఇండస్ట్రీలోని గ్లామర్ ఫేవరెట్‌గా నిలుస్తోంది. ఈ తాజా ఫోటోషూట్ ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్‌ను మరింతగా పెంచుతుంది అనడంలో సందేహమే లేదు. ప్రస్తుతం వివిధ అవకాశాల కోసం వెదుక్కుంటూ, రెగ్యులర్‌గా తన ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేస్తోంది. ఇక గ్లామర్‌లో మరో స్థాయికి ఎదిగే దిశగా ఆమె ప్రయాణం కొనసాగిస్తోంది.



# మహేష్‌ని అంతగా కష్టపెడుతున్నాడా?



సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబినేషన్ మూవీ SSMB29 కొత్త సంవత్సరం ప్రారంభంలో లాంచ్ అవుతుందని సమాచారం. నటీనటులు, సాంకేతిక నిపుణులను ఖరారు చేసారని తెలిసింది. వచ్చే ఏడాది ప్రారంభంలో అన్ని వివరాలను ప్రకటిస్తారు. ఈ సినిమా కోసం ఇప్పటికే మహేష్ శిక్షణలో పాల్గొంటున్నాడు. రామోజీ ఫిలింసిటీలో అవసరమైన శిక్షణ కొనసాగుతోందని తెలుస్తోంది. రాజమౌళి గతంలో ప్రభాస్, రానా, రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి స్టార్లకు షూటింగుకి వెళ్లే ముందే అవసరమైన శిక్షణను ప్లాన్ చేసారు. ఇప్పుడు అదే విధంగా మహేష్ ని కూడా సానబడుతున్నాడు. అతడి లుక్స్ ని మార్చారు. మార్షల్ ఆర్ట్స్ లో అవసరం మేర శిక్షణనిస్తున్నారని సమాచారం. ఫిలింసిటీలో మహేష్ బాబు రెగ్యులర్ ప్రాక్టీస్ కొనసాగుతోందట. ఇప్పటికే మహేష్ పై లుక్ టెస్టులు పలుమార్లు జరిగాయి. ఫైనల్ టెస్టులు కూడా జరగాల్సి ఉందని సమాచారం. ఇటీవలే లీక్డ్ ఫోటోలతో మహేష్ స్టైలిష్ లుక్స్ కి ప్రశంసలు కురుస్తున్నాయి. అలాగే సెట్స్‌లో స్టంట్స్ కోసం మహేష్ తీవ్రంగా శిక్షణ పొందుతున్నాడు. షూటింగ్ ప్రారంభం కావడానికి ముందే మహేష్ బాబు ఫైనల్ లుక్ టెస్ట్ నిర్వహించనున్నారని తెలిసింది. అడవి నేపథ్యంలో అడ్వంచర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కనుంది. ప్రపంచంలోని దట్టమైన కీకారణ్యాలలో, ఎగ్జోటిక్ లొకేషన్లలో ఈ సినిమా చిత్రీకరణ జరగనుంది. చాలా కాలం క్రితమే రాజమౌళి బృందం లొకేషన్లను ఫైనల్ చేసారు. జనవరిలో చిత్రీకరణ ప్రారంభమైతే, దాదాపు 25 నెలల పాటు చిత్రీకరణ సాగుతుందని చెబుతున్నారు. నిర్మాణానంతర పనుల కోసం చాలా ఎక్కువ సమయం పడుతుంది. రాజమౌళి గత చిత్రాల తరహాలోనే వీఎఫ్ ఎక్స్ కి ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది. దాదాపు 400-500 కోట్ల బడ్జెట్ ని కేఎల్ నారాయణ బృందం సమకూర్చనున్నారని గుసగుస వినిపిస్తోంది

# దీపికా పదుకొణేతో రోహిత్ శెట్టి సోలో సింగం!



'సింగం ఎగైన్' తో దీపికా పదుకొణే రోహిత్ శెట్టి కాప్ యూనివర్శ్ లోకి ఎంటర్ అయింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ శక్తి శెట్టి పాత్రలో దీపిక పెర్ఫార్మెన్స్ కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఫస్ట్ లుక్ దీపిక పోస్టర్ రిలీజ్ అయిన నాటి నుంచి ఆ పాత్ర ఎలా ఉంటుంది అన్న ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో కనిపించింది. ఆ విషయంలో దీపిక ఏమాత్రం డిజ ప్పాయింట్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ నేపథ్యంలో తాజాగా దీపికతో సోలో సింగం చిత్రాన్ని ప్రకటించి సర్ ప్రైజ్ చేసాడు. దీపిక మెయిన్ పాత్రలో ఓ చిత్రాన్ని చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది దీపికా పదుకొణే అభిమానులు మరో భారీ గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఇప్పటికే అమ్మడు 'పద్మావత్' లాంటి సినిమాతో బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటింది. ఇప్పుడు దీపిక కటౌట్ కి తగ్గ కంటెంట్ తో ఫుల్ లెంగ్త్ పాత్రతో స్పెషల్ ట్రీట్ ఇవ్వనుంది. తాజాగా దీనికి సంబంధించి రోహిత్ శెట్టి స్పందించాడు. 'దీపిక ప్రధాన పాత్రలో నటించాలంటే సరైన స్టోరీ కుదరాలి. ప్రస్తుతానికి ఈ ఆలోచన కేవలం నా మనసులోనే ఉంది. కానీ ఇది ఎంత దూరం వెళ్తుందో తెలియదు. 2018 వరకు కాప్ యూనివర్స్ లో మహిళా నటుల్ని యాడ్ చేయాలనే ఆలోచనలేదు. అక్షయ్ కుమార్ నటించిన 'సూర్యవంశీ' చిత్రాన్ని రూపొందిస్తున్న సమయంలో మహిళా పోలీసును తీసుకురావాలనే ఆలోచన వచ్చింది. అలా ప్రాజెక్ట్ లోకి లేడీ సింగంలు ఎంటర్ అయ్యాయి. దీపికతో సోలో సినిమా అనుకున్నా దీపిక గురించి నాకు తెలిసింది చాలా తక్కువ. ఓ ఆలోచన ఉంది. కానీ దాంతో ఎంత దూరం వెళ్తానో తెలియదు. దీపిక గురించి చాలా స్టడీ చేయాల్సింది. నాకు కేవలం ఓ నటిగానే తెలుసు. ఆమె గురించి కొంత ప్రాథమిక సామాచారం ఉంది. కానీ కాప్ స్టోరీ చేయాలంటే అది సరిపోదు. ఓ దర్శక, రచయితగా ఆమె గురించి ఇంకా తెలుసుకోవాలి' అని అన్నారు.

# పాన్ ఇండియా సినిమాకి పని చేసినా కష్టం వృద్ధా!

రామ్ చరణ్-ఎన్టీఆర్ హీరోలగా రాజమౌళి దర్శకత్వంలో విడుదలైన ఆర్ ఆర్ ఆర్ పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఆ విజయంతో ఇరువురు గ్లోబల్ స్థాయిలో ఫేమస్ అయ్యారు. హాలీవుడ్ లెజెండ్ జెమ్స్ కామెరూన్ సైతం ప్రశంసలు కురిపించారు. హీరోలిద్దరికీ హాలీవుడ్ అవకాశాలు సైతం వరించాయి. అలాగే సినిమా రంగంలో అత్యున్నత పురస్కారం ఆస్కార్ అవార్డు కూడా వరించింది. ఇలా ఎన్నో రికార్డులు ఆర్ ఆర్ ఆర్ పేరిట ఉన్నాయి. మరి ఇలాంటి ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడుడిగా ఫేమస్ అయిన సత్యదేవ్ కూడా నటించాడని ఎంత మందికి తెలుసు? అవును ఈ విషయాన్ని ఆయనే స్వయంగా రివీల్ చేసాడు. ఎంతో కష్టపడి ఆర్ ఆర్ ఆర్‌లో నటిస్తే సత్యదేవ్ సన్నివేశాల్ని ఎడిటింగ్ లో తీసేసారు. సినిమా లెంగ్త్ ఎక్కువ అవుతుందని అతడు నటించిన 16 నిమిషాల సీన్స్ ని తీసేసారు. ఈ విషయాన్ని ఆయనే తెలిపాడు. ఆ సినిమా కోసం దాదాపు పది రోజులు షూట్ లో పాల్గొన్నాడు. మరి ఇంతవరకూ ఎందుకు చెప్పలేదు అంటే చిత్రయూనిట్ పై ఉన్న గౌరవంతోనే ఎవరికీ చెప్పలేదన్నాడు. కానీ పదిరోజుల పాటు పనిచేయడం గొప్ప ఎక్స్ పీరియన్స్ ని అందించిందన్నాడు. సినిమాలెంగ్త్ ఎక్కువ అవుతుం దంటే సినిమాలో కొన్ని సన్నివేశాల్ని ఎడిట్ చేయడం సహజం. కొన్నిసార్లు అనవసరం అనుకుంటే హీరోల సన్నివేశాల్నే ట్రిమ్ చేస్తుంటారు. ఇక ఆర్ ఆర్ ఆర్ లో సత్యదేవ్ నటించాడు అన్న విషయాన్ని మాత్రం చిత్ర యూనిట్ ఎక్కడా రివీల్ చేయలేదు. అసలు అతడి పేరే బయటకు రాకుండా చూసుకున్నారు. ఎంత పనిచేయించుకుని పారితోషికం ఇచ్చేసినా నటించాడు కానీ తప్పక సీన్స్ తీయాల్సి వచ్చిందని ఓ మాట చెబితే బాగుండేది. అది అతడికి గౌరవంగా ఉండేది. కానీ దర్శక, నిర్మాతలెవరూ అతడి పేరే బయటకు రానివ్వలేదని తెలుస్తోంది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330